www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 20 జనవరి 2023

నేడు పలుచోట్ల విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

గాడాల, బూరుగుపూడి విద్యుత్ సబ్ స్టేషన్ వార్షిక మరమ్మతుల నిమిత్తం శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్నట్టు ఎఇ నక్కపల్లి శామ్యూల్ తెలిపారు. కోరుకొండ మండలం గాడల, నిడిగట్ల, మధురపూడి, బుచ్చంపేట, గుమ్ములూరు, బూరుగుపూడి, దోసకాయలపల్లి, నగరంలోని ఎస్‌వి మార్కెట్, పాత సోమాలమ్మ గుడి వీధి, తిలక్ రోడ్డు, రెహమత్ నగర్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఏరియా, కటారి నగర్, విఎల్.పురం జంక్షన్, సత్యనారాయణపురం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాత బండి.. పరుగెలాగండి..

- మొరాయిస్తున్న పల్లె వెగులు బస్సులు
- పాతవాటికే మరమ్మతులతో మమ
- ప్రయాణిలకు తప్పవని అవస్థలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాజమహేంద్రవరానికి చెందిన ఒక ఉద్యోగి తన విధి నిర్వహణలో భాగంగా నగరంలోని కాంప్లెక్స్ నుంచి కాకినాడ బయల్దేరారు. సూపర్ లగ్జరీ సర్వీసు కావటంతో సదరు ప్రయాణికుని నుంచి ఆర్‌టిసి యాజమాన్యం రూ.120 వసూలు చేసింది. సాయంత్రం 5గంటలకు రావల్సిన బస్సు 5.30 గంటలకు రావటంతో అప్పటికే 30 నిమిషాలు ఆలస్యమైంది. బస్సు బయలుదేరిన పది నిమిషాల అనంతరం కంబాల చెరువు సర్కిల్ వద్ద సాంకేతిక లోపంతో నిలిచిపోయింది. ఈ సంఘటనతో బస్సులోని 34 మంది ప్రయాణికులతో పాటు డ్రైవరు, కండక్టరు తెల్లముఖం వేశారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. కంబాల చెరువు వద్ద ఉన్న హైటెక్ బస్టాండ్‌కు సుమారు 7.30 గంటలకు ప్రయాణికుల కోసం ఆర్డినరీ బస్సును కేటాయించారు. దీంతో ప్రయాణికులు విసుగుచెంది సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించినా ఫలితం లేకపోయింది. వారి పరిస్థితిని అర్థం చేసుకుని చేసేది లేక గతిలేని పరిస్థితుల్లో ప్రయాణికులు అదే బస్సులో ప్రయాణించి రాత్రి 10 గంటలకు కాకినాడ చేరుకున్నారు.

ఈ పరిస్థితి ఆ 34 మందికే పరిమితం కాదు. జిల్లాలో అనేక మంది ప్రయాణికులు తరచూ ఇటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తక్కువ ఖర్చుతో ప్రజల ప్రయాణ అవసరాలు తీర్చటంతో ఆర్‌టిసి అందిస్తున్న సేవలు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆర్‌టిసి యాజమాన్యం మారు మూల పల్లెకు సైతం ఈ సర్వీసులను విస్తరించి విశేష సేవలను అందిస్తోంది. ఆర్‌టిసి లక్ష్యాన్ని సాధించటంతో అధికారులు, సిబ్బంది కీలకంగా పని చేస్తున్న విషయం విదితమే. మరోవైపు సమయపాలన ఉండదు. వేళకు సరిగ్గా బస్సులు రావు అన్న అపవాదు ఎప్పటి నుంచో ఉంది. కొన్ని బస్సుల కండిషన్ కూడా ఆందోళనకరంగా కనిపిస్తుంటోంది. గమ్యానికి చేరే వరకూ సందేహం కలుగక మానదు. పల్లెవెలుగు బస్సుల తీరు మరీ దయనీయంగా దర్శనమిస్తోంది. అధిక బస్సులు ఎక్కువగా కాలం సర్వీసులకు వినియోగించటంతో కాలం చెల్లినవే కనిపిస్తున్నాయి. ఆర్‌టిసి ఏడాది ప్రణాళికలో భాగంగా కొత్త బస్సులు కొనుగోలు చేయాలి. సుదూర ప్రాంతాలు తిరిగే బస్సులను కాలానుగుణంగా ఎక్స్‌ప్రెస్‌లు, తరువాత గ్రామీణ సర్వీసులుగా వినియోగించాలి. మరోవైపు రహదారులు దారుణంగా తయారయ్యాయి. పట్టణాలు, పల్లెలు, అంతర్ రాష్ట్ర, జిల్లా రహదారులని తేడా లేకుండా గోతులమయంగా మారాయి. దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

బస్ కండీషన్‌పై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ

జిల్లాలో 306 బస్సులు ఉన్నాయి. గతేడాది 100 బస్సులు ఫేజ్ లిఫ్టింగ్ చేశాము. బస్సులు సరిగా లేనివి గుర్తించి వాటికి పూర్తి స్థాయిలో కొత్త బాడీ ఏర్పాటు చేశాము. తాజాగా సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు సంబంధించి 25 బస్సులు బాడీలు ఏర్పాటు చేశారు. ఆర్‌టిసి గ్యారేజీలో రోజు వారీ పర్యవేక్షణ ఉంటుంది. అదే విధంగా ఎప్పటికప్పుడు మరమ్మతులు విధిగా జరుగుతున్నాయి. జిల్లాకు 48 కొత్త బస్సులు కేటాయించారు. గత అక్టోబరులో 12 బస్సులు వచ్చాయి. మార్చిలో మరో 36 బస్సులు రానున్నాయి. ఆర్‌టిసిలో ప్రయాణం సురక్షితం-సుఖవంతం అనే నినాదానికి అనుగుణంగా ప్రజలకు సేవలందిస్తోంది.

- షర్మిల అశోక,
జిల్లా ప్రజా రవాణా అధికారి.

జిల్లాలో 306 బస్సులు

తూర్పు గోదావరి జిల్లాలో రాజమహేంద్రవరం, నిడదవోలు, గోకవరం, కొవ్వూరు ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. ఈ నాలుగు డిపోల నుంచి అంతర్ రాష్ట్ర, జిల్లా సర్వీసులతో పాటు గ్రామీణ సర్వీసులు నడుస్తున్నాయి. మొత్తం 306 బస్సులు సేవలందిస్తున్నాయి. సుమారు 70 గ్రామీణ సర్వీసులు నడుస్తున్నాయి. ఇందులో చాలా వరకూ కాలం చెల్లినవేనని విమర్శలు విన్పిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత కిలోమీటర్లు తిరిగిన తరువాత బస్సులను నిలిపివేయాలి. 12 నుంచి 13 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులను కాలం చెల్లినవిగా భావించి పక్కన పెట్టాలి. సాధారణంగా సుపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులు రెండు రోజులకు సగటున 1,500 కిలోమీటర్లు వరకూ తిరుగుతాయి. విజయవాడ, భద్రాచలం, విశాఖ పట్నం సర్వీసు బస్సులు నెలకు 20 వేల కిలోమీటర్లపైగా ప్రయాణిస్తాయి. గ్రామీణ సర్వీసులు రోజుకు సగటున 300 కిలోమీటర్ల మేర తిరుగుతాయి. కానీ ఏళ్ల గడుస్తున్నా వీటి స్థానంలో కొత్తవి రాకపోవడంతో అటు సిబ్బంది, ఇటు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. పల్లెవెలుగు సర్వీసుల పరిస్థితి చాలా దయనీయంగా మారాయి. గేర్లు పడకపోవడం... గేర్లు వేస్తున్నప్పుడు భారీగా శబ్దాలు రావడం, ప్రయాణికులతో వెళ్తున్నప్పుడు మొరాయించడం వంటివి జరుగుతున్నాయి. చాలా బస్సులకు 'సెల్ఫ్' సమస్య ఉంది. ఎక్కడ మొరాయించినా ప్రయాణికులు నెట్టాల్సిన పరిస్థితి.

కానరాని నిబంధనలు

ఆర్‌టిసి కొత్తబస్సులను సూపర్ లగ్జరీ, డీలక్స్‌లుగా వినియోగిస్తారు. 7 లక్షల కిలోమీటర్లు తిరిగిన తరువాత ఎక్స్‌ప్రెస్‌లుగా మారుస్తారు. అక్కడకు కొద్దిరోజుల తరువాత గ్రామీణ పల్లెవెలుగు సర్వీసుగా మార్చుతారు. 13 లక్షల కిలోమీటర్లు తిరిగిన తరువాత వాటిని కాలం చెల్లినవిగా పరిగణించి కార్గో, ఇతరత్రా సేవలకు వినియోగిస్తున్నారు. ఏళ్ల తరబడి కొత్త బస్సులు లేకపోవడంతో ఉన్న వాటితో సిబ్బంది నెట్టుకొస్తున్నారు. బస్సు డిపోలకు చేర్చినప్పుడు స్థితిగతులను లాగ్‌బుక్‌లో రాయాలి. బస్సు సాంకేతిక సమస్యలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి డిపో మెకానిక్‌లు వాటిని బాగుచేస్తారు. ఈ ప్రక్రియ అంతా రాత్రి పూట జరుగుతుంది. ఆ మరుసటి రోజుకు సమస్యలను పరిష్కరించి బస్సును వేళకు అందుబాటులో ఉంచాలి. కానీ డిపోల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదని మెకానిక్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని బస్సులు మరమ్మతులకు కూడా వీల్లేని స్థితిలో ఉన్నాయని అంటున్నారు. దీనికితోడు డిపో గ్యారేజీల్లో సిబ్బంది కొరత, ఉద్యోగ విరమణ పొందిన వారి స్థానంలో కొత్తవారి నియామకం పూర్తి స్థాయిలో జరగటంలేదు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో నెట్టుకు రావాల్సిన పరిస్థితి నెలకొందని తెలుస్తోంది.

లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పింఛన్లు

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్, కడియం

రాష్ట్రంలో అర్హులైన పింఛను లబ్ధిదారులకు ప్రతినెలా ఒకటో తేదీనే పింఛను ఠంచనుగా వాలంటీర్ల ద్వారా ఇంటి ముంగిటకే అందజేస్తున్నట్టు హోమ్ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పేర్కొన్నారు. కొవ్వూరు పట్టణంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి వనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు పెడుతున్నామని చెప్పారు. కరోనా వంటి విపత్కర సమయంలో కూడా సంక్షేమ పథకాలు ఆపకుండా అందించిన ఘనత ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. స్థానిక నాయకులు, అధికారులు, సచివాలయాల ఉద్యోగులు వాలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరించి, ప్రజలు సమస్యలు తెలుసుకుని అక్కడకక్కడే సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించి కష్ట కాలంలో వారిని ఆదుకున్నట్టు చెప్పారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారిచిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, జగనన్న ప్రభుత్వం నామినేటడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించినట్టు చెప్పారు. గ్రామ, వార్డు వాలంటీర్లు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలవాలని, అర్హులకు అన్ని సంక్షే మ పథకాలను అందజేయాలని వనిత పేర్కొన్నారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి మూడేళ్లుగా ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, ఎఎంసి చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్లు, మన్నే పద్మ, గండ్రోతు అంజలీ దేవీ, బండి పట్టాభి రామారావు ముదునూరి నాగరాజు, కౌన్సిలర్ వరిగేటి లలితా కుమారి, వరిగేటి సుధాకర్, అధికారులు, నాయకులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి వనిత

కడియంలో నాగేశ్వర్ పర్యటన

మండలంలోని కడియం గ్రామంలో గురువారం వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులతో కలిసి ఈ మూడున్నరేళ్ల జరిగిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని వారికి వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికులు చందన నాగేశ్వర్‌కు స్థానికంగా నెలకొన్న సమస్యలను వివరించారు, వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీలు వంటి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమస్యలకు తగిన పరిష్కారం చూపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఒక వికలాంగురాలు వరసాల ప్రేమకుమారికి నాగేశ్వర్ వీల్‌చైర్ మంజూరు చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో కనీస మౌలిక వసతులు లేవని తెలుసుకుని త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అర్హత ఉంటే చాలు సంక్షేమ ఫలాలు ఇంటి గడపలోకే వస్తున్నాయని ప్రజలు చెబుతున్న మాట ఆనందకరంగా ఉందన్నారు. ఎటువంటి దళారీ వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోనే జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, వైసిపి మండల అధ్యక్షులు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, డైరెక్టర్లు ఈలి గోపాలం, సాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, తిరుమలశెట్టి శ్రీను, వార రాము, ఎంపిటిసి బట్టు చిన్ని, సాకా పట్టాభి, గుత్తుల వాసు, దొడ్డా బుజ్జి, ఓగిరాల రాజు, శాఖా సురేష్, మణికంఠ, కుసుమూరి బాబులు, పూడి బ్రహ్మం, జగదీశ్, ఐతిరెడ్డి అయ్యప్ప పాల్గొన్నారు.

కడియంలో పర్యటిస్తున్న నాగేశ్వర్

కానిస్టేబుల్ పరీక్షలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-రాజానగరం

ఆదివారం నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుళ్ల పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని పరీక్షల రీజనల్ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.టేకి తెలిపారు. గురువారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇసి హాల్లో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాజమండ్రి రీజనల్ కోఆర్డినేటర్ ఎస్.టేకి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, క్రైం బ్రాంచ్ ఎఎస్‌పి జి.వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి రామ్ వర్మ, వెంకటేశ్వరరావు, సిఐ పి.కాశీవిశ్వనాథం ఆయా పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్స్ హాజరయ్యారు. దీనిలో ఈ నెల 22న నిర్వహించనున్న పోలీస్ కానిస్టేబుళ్ల పరీక్షల ఏర్పాట్లకు సంబంధించిన పలుకీలక అంశాలను చర్చించారు. దీనికి సంబంధించిన వివరాలను ఆచార్య ఎస్.టేకి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లును నిబంధనల ప్రకారం పూర్తి చేస్తున్నామన్నారు. ఏలాంటి ఘటనలు జరగకుండా గట్టి భద్రతా చర్యలను ఏర్పాటు చేశామన్నారు. ఏర్పాట్లను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారుర. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ఆయా పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్స్ పాల్గొన్నారు.

ఆర్‌టిసి లక్కీడిప్ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఆర్టీసీ లక్కీ డీప్ విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. రాజమహేంద్రవరం డిపో నుండి నడిపే రాజమండ్రి - కాకినాడ (వయా) రాజానగరం, రాజమండ్రి- కోటిపల్లి సర్వీసులలో ప్రయాణించే బస్సు ప్రయాణికులు ఆయా బస్సులతో ఏర్పాటు చేసిన లక్కీడిప్ బాక్సులలో 01-01-2023 నుంచి 15-01-2023 వరకు వేసిన టిక్కెట్లను 15 రోజులవి సమీకరించారు. రూటు వైజుగా టిక్కెట్లను రాజమండ్రి బస్టేషన్‌లో డిపో మేనేజరు ఎస్‌కె.షబ్నం బస్ స్టేషన్‌లో ఉన్న ప్రయాణికులు, విద్యార్థులు, డిపో సిబ్బంది సమక్షంలో సమావేశంలో ఏర్పాటు చేసి డ్రా తీయించారు. ఈ డ్రాలో విజేతలైన ప్రయాణికులకు భేరి గ్రూపు ప్రోడక్ట్స్ అధినేత నాగేశ్వర రావు సౌజన్యంతో బహుమతులను అందజేశారు. మొదటి బహుమతులు బి.నూకరాజు, దీప, రెండో బహుమతులు కుమార్, జోడా సత్యనారాయణకు అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ అజయ్‌బాబు, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఖండవల్లిలో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని ఖండవల్లి సచివాలయంలో ఆధార్ సేవా కేంద్రాన్ని గురువారం ఎంపిపి కార్చెర్ల సీతారామ ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధార్ సేవా కేంద్రం విధుల గురించి వివరించారు. ఆధార్ సేవా కేంద్రం రావడానికి కృషి చేసిన ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.రమేష్, ఎంపిటిసిలు పల్లేటి రవికుమార్, బొక్కే వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఎ.లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ఎ.వేణుగోపాలరావు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధార్ ప్రత్యేక క్యాంపులు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలో నిర్వహిస్తున్న ఆధార్ ప్రత్యేక క్యాంపులను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్ తెలిపారు. దమ్మెన్నులో శుక్రవారం, వడ్లూరులో శనివారం, వెలగదుర్రులో సోమవారం, కాల్దారిలో మంగళవారం ఆయా గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆధార్ కార్డుల్లో సవరణలు, అప్డేట్‌లు, మార్పులు చేర్పులకు వినియోగించుకోవాలని సూచించారు.

సత్యసాయిరామ్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-నిడదవోలు

నిడదవోలు వాకర్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు సింగంశెట్టి సత్యసాయిరామ్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబాన్ని టిడిపి సీనియర్ నాయకులు కుందుల సత్యనారాయణ గురువారం పరామర్శించారు. సాయిరామ్ సోదరుడు సింగంశెట్టి బాబీ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో టిడిపి నాయకులు వాకలపూడి వెంకటరత్నం, గంటా శ్రీనివాసరావు మద్దుకూరి శ్రీనివాసరావు, రుద్రరాజు, భోగిరెడ్డి రామకష్ణ పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో శ్రీ మహతి విజయభేరి

ప్రజాశక్తి - సీతానగరం

ప్రతిష్టాత్మక ప్రతిభా పరీక్ష అయిన ఇంటర్ నేషనల్ మేథ్స్ ఒలింపియాడ్ పరీక్షలో తమ విద్యార్థులు 'జోనల్ స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించారని కాటవరం శ్రీమహతి హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ తెలిపారు. న్యూఢిల్లికి చెందిన 'మేథ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఇంటర్ నేషనల్ మేథ్స్ ఒలింపియాడ్ ప్రతిభా పరీక్షలో విద్యార్థులు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ మొత్తం 45 మంది జోనల్ గోల్డ్ మెడల్స్, 32 మంది విద్యార్థులు లెవెల్-2కు ఎంపికయ్యారని ఐఐటి అకడమిక్ డైరెక్టర్ రాంప్రసాద్ తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

రోజూ సగటున 91.19 పౌర సేవలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

గ్రామ వార్డు సచివాలయాల ద్వారా సగటున ప్రతి రోజూ 91.19 పౌర సేవలు అందిస్తున్నామని కలెక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో రెవెన్యూ, రీ సర్వే, జాతీయ రహదారులు, హౌస్ సైట్స్, స్పందన, జిజిఎంపి, పౌర సేవలపై వెలగపూడి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలో ఫిబ్రవరి 23 నాటికి 10 గ్రామాల్లో సర్వే చేపట్టాల్సి ఉండగా ఇప్పటికే 8 గ్రామాల్లో కార్యాచరణ ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను పూర్తి చేశామన్నారు. జిల్లాలో పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన కోసం 941.3 ఎకరాలకు గాను క్షేత్ర స్థాయిలో 337 ఎకరాల్లో మ్యుటేషన్ చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రాప్ నమోదు 90024 ఎకరాలకుగాను 83, 184 పూర్తి చేశామన్నారు. ఇకెవైసికి సంబంధించి 11,5750 మంది రైతులలో 85,641 మంది డేటా ఇకెవైసి పూర్తి చేసినట్టు కలెక్టర్ తెలిపారు. జగనన్న పాలవెల్లువ 49 యూనిట్స్‌లో 35 యూనిట్స్ ద్వారా ప్రతి రోజూ సగటున 3,093 లీటర్ల పాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. గృహ నిర్మాణాలకి చెందిన ఉగాదికి నిర్దేశించిన లక్ష్యాలలో 68 శాతం మేర ప్రగతి పథంలో ఉన్నట్లు తెలిపారు. 25,030 స్వయం సహాయక సంఘాలకు గృహ రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద 984 పనులకు గాను 956 పనులకు పరిపాలన ఆమోదం ఇచ్చినట్టు చెప్పారు. వాటిలో 885 పనులు ప్రారంభించినట్టు చెప్పారు. ఈవారం 46,690 సేవలకు 91.19 సగటు సేవలు అందించగలిగామన్నారు.

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ జెసిలు

బ్లేడ్ బ్యాచ్ ఆగడాలను అరికట్టాలి

ప్రజాశక్తి-ధవళేశ్వరం

ప్రశాంతంగా ఉన్న ధవళేశ్వరంలో బ్లేడ్‌బ్యాచ్ ఆగడాలతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారని రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బ్లేడ్‌బ్యాచ్ దుండగుని దాడిలో మతి చెందిన యువకుడు అండిబోయిన రాజేష్ కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ గోరంట్ల, శాసనమండలి మాజీ డిప్యూటీ వైస్ ఛైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం, రాష్ట్ర శెట్టిబలిజ సాధికార సమితి కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా కంచర్ల లైన్ ప్రాంత ప్రజలు బ్లేడ్ బ్యాచ్, గంజాయి, నాటు సారా వంటివి విచ్చలవిడిగా తమ ప్రాంతంలో పెరిగిపోయాయని, దీనివల్ల తాము ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గోరంట్ల స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే ఫోన్‌లో పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి, నాటు సారా వంటి వాటిపై ప్రత్యేక దష్టి సారించాలని, గ్రామంలో రాత్రిపూట గస్తీ నిర్వహించాలని, అనుమానాస్పద, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకోవాలని గోరంట్ల విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆ యువకుడి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వం కూడా ఆదుకోవాలని గోరంట్ల కోరారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.పది వేల సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం టౌన్ ప్రెసిడెంట్ పండూరి అప్పారావు, ఆళ్ల ఆనందరావు, పిన్నింటి ఏకబాబు, పుక్కల సత్తిబాబు, యర్రమోతు ధర్మరాజు, తలారి.మూర్తి, చెల్లుబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

తెలుగు సాహిత్యంలో వేమన సుస్థిర ప్రస్థానం

రాజానగరం అక్కులో పాల్గొన్న విసి

తెలుగు సాహిత్యంలో వేమన సుస్థిరమైన ప్రస్థానమని పలువురు కొనియాడారు. గురువారం వేమన జయంతోత్సవాలను పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కడియం విద్యా వనరుల కేంద్రంలో ఎంఇఒ వి.లజపతిరాయ్ వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, కవి చిలుకూరి శ్రీనివాసరావు, ఆకుల సూర్యనారాయణ, హెచ్‌ఎం కె.లక్ష్మణ కుమార్, కె.జయరాజ్, తోట సత్యనారాయణ, విజయ కుమారి, ఉపాధ్యాయులు పితాని సత్యనారాయణ, విఆర్ఒ ఈలి ప్రసాద్ పాల్గొన్నారు. ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం టి.సత్యనారాయణ అధ్యక్షతన జయంత్రి నిర్వహించారు. **తాళ్లపూడిలో** తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు టి.రాధిక, డిటి లాల్ అహ్మద్, ఎఎస్ఒ జోడాల వెంకటేశ్వరరావు నివాళులర్పించారు. **దేవరపల్లి** పల్లంట్లలో యోగి వేమన అభ్యుదయ సంఘం సభ్యులు కూచిపూడి సత్యనారాయణ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. **రాజానగరం** ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో విసి ఆచార్య జివిఆర్ ప్రసాదరాజు వేమనకు నివాళి అర్పించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఒఎస్‌డి ఆచార్య ఎస్.టేకి, డాక్టర్.ఎ.మట్టారెడ్డి, ఎస్.లింగారెడ్డి, డాక్టర్ ఎం.గోపాలకృష్ణ, డాక్టర్ కెవిఎన్‌డి.ప్రసాద్ పాల్గొన్నారు.

కడియంలో...

అవసరం మేరకే ఎరువుల వినియోగం

ప్రజాశక్తి-గోపాలపురం

పంటలకు అవసరం మేరకు మాత్రమే ఎరువులు, పురుగు మందులు వినియోగిస్తూ రసాయన అవశేషాలు లేని పంట ఉత్పత్తులను పొందడమే పొలంబడి ముఖ్య ఉద్దేశం అని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ బోస్ బాబు తెలిపారు. గురువారం మండలంలోని వెంకటాయపాలెంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోస్ బాబు రైతులతో మాట్లాడుతూ పొలంబడి ఉద్దేశం, దానివల్ల రైతులకు కలిగే లాభాలను వివరించారు. ముఖ్యంగా సమగ్ర ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణకు సంబంధించిన వివరాలను రైతులకు తెలిపారు. ప్రతి ఒక్క రైతు పంట పూర్తయ్యేంతవరకు పొలం దుక్కి దున్నిన సమయం నుంచి పంట కోసి విక్రయించేంతవరకు వ్యవసాయంలో చేసే ప్రతి ఒక్క పనినీ రికార్డు రూపంలో వివరాలను నమోదు చేసుకోవాలని, ఇతర అధికారులు ధ్రువీకరణ చేసే ముందు ఇవన్నీ పరిశీలించి సంతృప్తి చెందిన తరువాతే ఆ రైతులకు సర్టిఫికేషన్ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రంగారావు, పి.చంద్రశేఖర్, ఎఒలు బి.రాజారావు, వెంకన్నబాబు పాల్గొన్నారు.

తోకల కుటుంబానికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి-కడియం

మండలంలోని దుళ్లలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తోకల రాధాకృష్ణ కుటుంబ సభ్యులను వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు గురువారం పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళు లులర్పించారు. రాధాకృష్ణ కుమారులు తోకల వీరవెంకట్రావు, నాగేశ్వరరావు, వెంకన్నను ఓదార్చారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే రాధాకృష్ణ మృతి తీరని లోటని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో మండల వైసిపి అధ్యక్షుడు యాదల స్టాలిన్, గ్రామ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఈలి గోపాలం, భీమిరెడ్డి నాగేంద్ర, కొత్తపల్లి చంటిబాబు, ఈదర దీనదయాళ్, యర్రా సూర్యనారాయణ, తాతపూడి బాబీ, సన్నపు బ్రహ్మానందం తదితరులు ఉన్నారు.

కారుణ్య నియామకం కింద 14 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - కాకినాడ

కారుణ్య నియామకంలో ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో విధులు నిర్వర్తించి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు గురువారం కలెక్టరేట్లో కలెక్టర్ కృతికా శుక్లా కారుణ్య నియామకం కింద 13 మందికి జూనియర్ సహాయకులుగాను, ఒకరికి ఆఫీస్ సబార్డినేట్గాను ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి ఖాళీల సంఖ్య రోస్టర్, సీనియారిటీ ప్రకారం అభ్యర్థులకు పోస్టింగ్స్ ఇచ్చామన్నారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులు చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసి జిల్లాకు గుర్తింపు తీసుకు రావాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్ రెడ్డి, కలెక్టరేట్ ఎ.ఒ జివిఎస్ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నియామక ఉత్తర్వులు అందజేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

సినీ నటి జయప్రదకు స్వామి జ్ఞాపికను అందజేస్తున్న దేవస్థానం అధికారులు

సత్యదేవుని దర్శించుకున్న సినీ నటి జయప్రద

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని సినీ నటి, మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద దర్శించుకున్నారు. గురువారం కొండపైకి వచ్చేసిన జయప్రదకు దేవస్థానం అధికారులు ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు. అనంతరం జయప్రద స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పండితులు నటి జయప్రదకు వేద ఆశీస్సులు అందజేసి, స్వామి వారి జ్ఞాపికను, ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం పి.ఆర్.ఒ డి.వి.ఎస్ కృష్ణారావు, లక్ష్మీనారాయణ, కె.రాంబాబు పాల్గొన్నారు

చొల్లంగి అమావాస్యకు ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి - కరప

చొల్లంగి అమావాస్య శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా ట్రాఫిక్ ను మళ్లింపు మార్గాలు ఖరారు చేసినట్లు కరప ఎస్ఐ ఎస్.రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన ప్రకటనలో తెలుపుతూ అమావాస్య తీర్థానికి పలు జిల్లాల నుండి భారీ స్థాయిలో వచ్చే యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 21వ తేదీన శనివారం చొల్లంగి అమావాస్య సందర్భంగా కాకినాడ నుండి అమలాపురం వైపు అమలాపురం నుండి కాకినాడ వైపు పోవు వాహనాలు ఎన్హెచ్ 216మీదుగా కాకినాడ నుండి అమలాపురం వైపు పోవు వాహనాలు జగన్నాధపురం, అన్నామాల్ సెంటర్, తూరంగి, నడకుదురు, గురజనాపల్లి, చొల్లంగి, చొల్లంగి పేట గ్రామాల మీదుగా అంబేద్కర్ బొమ్మ వద్ద నుండి హైవే చేరుకొని అక్కడ నుండి అమలాపురం వైపు వెళ్లాలన్నారు. అమలాపురం నుండి కాకినాడ వచ్చే వాహనాలు జాంకరు తూము, జి. వేమవరం, గొర్రిపూడి, పెనుగుదురు, నడకుదురు, అన్నమ్మఘాటి సెంటర్ మీదుగా కాకినాడ చేరుకోవాలని సూచించారు. 21వ తేదీన తెల్లవారు జామున 3.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని వాహన ప్రయాణికులు గమనించాలని కోరారు.

ఆదిత్యలో జేమ్స్వాట్కు ఘన నివాళి

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ మరియుగ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జేమ్స్ వాట్ 287వ జయంతివేడుకలు "జేమ్స్ వాట్ భవన్"లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వైకెఎస్ సుబ్బా రావు మాట్లాడుతూ జేమ్స్ వాట్ ఒక స్కాటిష్ ఆవిష్కర్త మెకానికల్ ఇంజనీర్ ఆవిరి యంత్ర ఆవిష్కరణతో పారిశ్రామిక విప్లవం మొదలైందని, జేమ్స్వాట్ పరిశోధనలకు మెచ్చిన లండన్ ప్రభుత్వం 1785లో ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీకి ఎంపిక చేసిందని అన్నారు. జేమ్స్ వాట్ స్టీమ్ ఇంజన్ ప్రత్యేకతను ఆ తర్వాత మొదలైన పారిశ్రామిక విప్లవం గురించి అద్భుతంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఐ.ఈ.ఐ స్టూడెంట్ చాప్టర్, డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజ నీరింగ్ నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డీన్ పి.ఎస్.వి.వి.ఎస్. రవికుమార్, వివిధ విభాగాధిపతులు, గ్రంథా లయ అధికారులు కే.అశోక్ కుమార్, కె.వెంకట రమణ, ఐ.ఇ.ఐ స్టూడెంట్ చాప్టర్ కోఆర్డినేటర్ డాక్టర్ అఖిలేష్ కుమార్ సింగ్, ఫాకల్టీ, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

మడ అడవుల సంరక్షణపై నేడు కోరంగిలో అవగాహన సదస్సు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మడ అడవుల సంరక్షణ సామాజిక బాధ్యత మీడియా పాత్ర అనే అంశంపై జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో కోరంగి లోని కోరంగి కాంప్లెక్స్లో ఈ నెల 20వ తేదీ శుక్రవారం ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అధ్యక్షతన అవగాహన సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమం ద్వారా అన్ని తీరప్రాంత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పర్యావరణ రక్షణ చట్టం 1986 ప్రకారం కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నోటిఫికేషన్ 2019 ద్వారా నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ భారతదేశ శాఖ అందించిన సమాచారం ప్రకారం మన ప్రభుత్వం మహారాష్ట్ర, గోవా, గుజరాత్, ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు, కర్ణాటకతో సహా తొమ్మిది రాష్ట్రాల్లో మడాడవల పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు రూపొందించారు. కార్యక్రమానికి ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి జర్నలిజం మౌలిక సూత్రాలు విలువలు అంశాలపై విలేకరులతో చర్చించనున్నారు.

హోం మంత్రి వనితకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

చర్మకారుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కోటనందూరు

చర్మ కారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఆరుగుల మోషే అన్నారు. గురువారం రాష్ట్ర హెూం మంత్రి తానేటి వనితను మర్యాదపూర్వకంగా కలిసి కోటనందూరు మండలం భీమవరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ గ్రహాల ఆవిష్కరణకు రావాలని కోరారు. అనంతరం చర్మ కారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నవరత్నాలలో సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యాయులు తుత్తలపూడి రమణ, తాతపూడి రాజేష్ పాల్గొన్నారు.

నాగేశ్వరరావు అంత్యక్రియల్లో పాల్గొన్న దవులూరి దొరబాబు

నాగేశ్వర రావు మృతికి దొరబాబు సంతాపం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం గొంచాల గ్రామ వైసిపి సీనియర్ నాయకులు పార్టీ కోసం అహర్నిశలు పాటుపడిన మోర్త నాగేశ్వరరావు మృతికి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, దవులూరి దొరబాబు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన నాగేశ్వరరావు అంత్యక్రియల కార్యక్ర మంలో హౌసింగ్ చైర్మన్ దొరబాబు గురువారం పాల్గొన్నారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు. కార్యక్రమంలో సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని నాగేశ్వరావు మతదేహం వద్ద నివాళులు అర్పించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన జొన్నలగరువు గ్రామానికి చెందిన కొంగు రాజబాబు కుటుంబ సభ్యులను పిఠాపురం ఎంఎల్ఎ పెండం దొరబాబు ఆదేశాల మేరకు ఎంపిపి కారే సుధా శ్రీనివాస్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదువేలు అందజేశారు. ఆయన వెంట మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్ సర్పంచ్ శీలం పెద్ద అప్పారావు, ఎంపిటిసి బర్రె రవి, ఉపసర్పంచ్ గుండ్ర చిన్నారావు, జగ్గారావు తదితరులు పాల్గొన్నారు

పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జిల్లాలో ఈ నెల 22వ తేదీన జరగనున్న పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని ఎస్పి రవీంద్రనాథ్ బాబు తెలిపారు. ఈ మేరకు కోరంగి కైట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే రాత పరీక్ష కేంద్రాలను ఆయన గురువారం పరిశీలించి ఎగ్జాం సెల్ నిర్వాహకులతో మాట్లాడారు. దీనికి సంబం ధించి కైట్ ఇంజనీరింగ్ కళాశాల ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఆయన పలు సూచనలు ఇచ్చారు. కైట్ కళాశాలలో 1000 మంది కైట్-2 కళాశాలలో 1000 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు కోరంగి ఎస్.ఐ.పి శ్రీనివాస్ కుమార్ తెలిపారు. 22వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా 400 మంది మహిళా అభ్యర్థులు, 1600 మంది పురుష అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు ఆయన వెంట ఎఎస్పి శ్రీనివాస్, కాకినాడ రూరల్ సీఐ కె.శ్రీనివాస్, కైట్ కళాశాల ఎగ్జామ్స్ సెల్ ఇన్చార్జ్ ధనరాజ్, ప్రతాప్, సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

కైట్ ఎగ్జామ్స్ సెల్ సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పి రవీంద్రనాథ్ బాబు.

కెసిబిఎస్లో దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ

ది కాకినాడ కో ఆపరేటివు బిల్డింగ్ సొసైటీ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం సంఘ ప్రధాన కార్యాలయంలో సభ్యులకు దంత వైద్య శిబిరాన్ని సంఘ అధ్యక్షులు కోసూరి శ్రీనివాస సత్యన్నారాయణ మూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పూర్వ అధ్యక్షులు కోసూరి కష్ణారావు, కోసూరి యదు సూర్యల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. వివిధ రంగాలలో నిష్ణాతు లైన డాక్టర్లతో నిర్వహించే వైద్య శిబిరాలను సభ్యులు అందరూ వినియోగిం చుకుని పరిపూర్ణమైన ఆరోగ్యంతో ఉండా లని ఆకాంక్షించారు. దంత వైద్య శిబిరంలో గుంటూరుకు శ్రీధన్వి డెంటల్ క్లినిక్ డాక్టర్ సిహెచ్ ఎస్వీఎస్ ఎల్.స్రవంతి, కాకినాడకు చెందిన సమీక్ష డెంటల్ క్లినిక్ డాక్టర్ సువర్ణరాజు పాల్గొని సభ్యులకు దంతపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సంఘ ఉపాధ్యక్షులు రెడ్డి వీరరాజేంద్రకుమార్, కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరక్టర్లు ముమ్మిడి వెంకటరమణ, ముత్తా మధు, ఒబిలిశెట్టి బుచ్చి రాజు, శివబాలయోగి, కోసూరి లక్ష్మి ప్రసాద లావణ్య, మేనేజరు చీమలకొండ గంగాధరం పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కోసూరి సత్యనారాయణమూర్తి, దంత వైద్యులు

పిఠాపురంలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ప్రత్తిపాడులో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

మహిళా న్యాయవాదిపై దాడికి వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి - పిఠాపురం

మహిళా న్యాయవాదిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. గురువారం పిఠాపురం కోర్ట్ ఆవరణలో న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. న్యాయవాదులకు రక్షణ కల్పించాలని, రక్షణ చట్టం చేయాలని, దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రాజారావు మాట్లాడుతూ కాకినాడ న్యాయవాది అన్నపూర్ణమ్మ ఆమె కుటుంబ సభ్యులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా కార్యదర్శి జి .ఎస్ .భాస్కరాచార్యులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదులకు రక్షణ చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్ఎం అలీ, కార్యదర్శి ముమ్మిడి రామకష్ణ న్యాయవాదులు బి.ఎల్. దొర, గుబ్బల సురేష్ బాబు, కె విజయ్ కుమార్, కొంజర్ల అప్పారావు, ఎం సత్యవతి, కష్ణవేణి, గౌతు రాజా, జి రేగన్ రాజు వై.వి .ఎస్. మూర్తి, పి. రాజు, సత్యనారాయణ, ఉదయ్ భాస్కర్, సురవరం వెంకటేశ్వరరావు, ఏవి కోటేశ్వరరావు పాల్గొన్నారు. **ఏలేశ్వరం :** ప్రత్తిపాడు కోర్టు న్యాయవాదులు గురువారం విధు లను బహిష్కరించి నిరసన చేపట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బుగత శివ ఆధ్వర్యంలో న్యాయమూర్తి కె.భాను, ప్రత్తిపాడు సిఐ కిషోర్ బాబుకు న్యాయవాదులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాజాల చిట్టిబాబు, కోశాధికారి ఆర్.వెంకట్రావు న్యాయవాదులు ఎ.కుక్కుటేశ్వరరావు, జిఎస్ సుబ్రమణ్యం, అవసరాల దేవి, పిల్లి బలరాముడు, ఆకుల హరిబాబు, కాపిసెట్టి శ్రీనివాసరావు, వాసిరెడ్డి శివప్రసాద్, పోతుల జోగేష్, కిలపర్తి శ్రీనివాస్, సింహాద్రి సూరిబాబు, పలివెల నాగేంద్ర, లోవదుర్గ వెంకటరెడ్డి ఉన్నారు.

నేరాలు ఘోరాలు

ప్రమాదంలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి- రౌతులపూడి

రాజవరం గ్రామ శివారు బుధవారం అర్ధరాత్రి ట్రాక్టర్. బైకు ఢీకొని నలుగురికి గాయాలయ్యాయి. కోటనందూరు వైపుగా వెళుతున్న ట్రాక్టర్ ను చిన్నయ్యపాలెం గ్రామం నుంచి రాజవరం వైపుగా వస్తున్న బైకు ఢీ కొట్టుకోవడంతో రాజవారానికి చెందిన కంటిపాము విజయ్ బాబు, కాపు చంటి, ఏడిద కుమార్ బాబులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రిలో తరలించగా, మరొకరిని తుని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి కోటనందూరు పోలీసులు చేరుకొని కారణాల స్థానికులు అడిగి తెలుసుకున్నారు.

వరి కుప్ప దగ్ధం

ప్రజాశక్తి - కోటనందూరు

అల్లిపూడి గ్రామ సమీపంలో అనుమానాస్పద రీతిలో వరికుప్పకు నిప్పంటుకుంది. రైతు ఎ.పేరయ్య రెండు ఎకరాల్లో వరి పంటను సాగు చేసి తుఫాను కారణంగా రోడ్డు పక్కనే కుప్ప వేసుకున్నాడు. తుని అగ్నిమాపక ఎస్ఐ డి.రామకృష్ణరాజు తెలిపిన వివరాల ప్రకారం గురువారం వరి కుప్పకు నిప్పు అంటుకుందని వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి మంటలను ఆర్పివేశారు. రోడ్డు పక్కనే ఆకతాయిలు బీడీలు, సిగరెట్లు కాల్చి పడేసిన కారణంగా ప్రమాదం జరిగి ఉండొచ్చు అంచనా వేస్తున్నారు. రూ.1,10,000 నష్టం వాటిలిందని ఎస్ఐ అంచనా వేశారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-కొత్తపేట

మనస్థాపానికి గురై వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కొత్తపేట అదనపు ఎస్ఐ డి.శశాంక తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలివి.. కొత్తపేటకు చెందిన యేలిశెట్టి సత్యసాయి రమేష్ తన భార్య లోవ సీత సుందరి, ఇద్దరు కుమార్తెలు, అత్తగారైన బండారు అనంత లక్ష్మితో స్థానిక కమ్మిరెడ్డిపాలెంలో నివాసముంటున్నారు. గురువారం ఉదయం సీత సుందరి తన పిల్లలను స్కూలుకి పంపించే క్రమంలో పిల్లలపై కోపపడడంతో భర్త మందలించాడు. అనంతరం భర్త సత్యసాయి రమేస్ పిల్లలను స్కూలుకి తీసుకుని వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చేసరికి తన భార్య సీత సుందరి పడక గదిలో ఉరేసుకుంది. ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు. దీనిపై మృతురాలి తల్లి అనంతలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులు చేస్తున్నట్టు అదనపు ఎస్ఐ తెలిపారు.

మంచినీటి పథకంలో ఫల సాయం వేలం

ప్రజాశక్తి- యు. కొత్తపల్లి

నాగులపల్లి రక్షిత మంచినీటి సరఫరా పథకంలో ఉన్న కొబ్బరి, మామిడి చెట్లకు సంబంధించి నాగులపల్లి పంచాయితీ కార్యాలయంలో జడ్పి రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో గురువారం వేలంపాట నిర్వహించారు. వాకతిప్ప గ్రామానికి చెందిన దాకే ఆశీర్వాదం రూ.40 వేలకు ఫల సాయాన్ని దక్కించుకోగా జీఎస్టీతో కలిపి రూ.47,200 చెల్లించనున్నట్టు తెలిపారు. రక్షిత మంచినీటి పథకంలో ఉన్న 20 కొబ్బరి చెట్లు, 8 మామిడి చెట్లు అలాగే ఇతర ఫలాసాయాన్ని పొందే విధంగా వేలంపాట ఖరరాయినట్టు కాకినాడ జడ్పి ఆర్ఒ శాస్త్రి తెలిపారు.

23 నుంచి కార్మిక మహాగర్జన

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో రెవెన్యూ డివిజన్ ఆఫీసుల వద్ద సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే దీక్షల పోస్టర్ను స్థానిక రెవెన్యూ కాలనీలోని పి.ఆర్ భవన్లో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తాటిపాక మధు మాట్లాడుతూ బిజెపి ప్రైవేటీకరణ విధానాలకు స్వస్తి పలికి, విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందాం అని, జనవరి 27న విశాఖలో జరిగే కార్మిక మహాగర్జనకు మద్దతుగా 23, 24 తేదీల్లో రెవెన్యూ డివిజనల్ ఆఫీసుల వద్ద జరిగే దీక్షలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 25వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే నిరసనలకు పార్టీ ప్రజా సంఘాలు ప్రజలు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బోడకొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సత్యనారాయణ (పిఎస్), పప్పు ఆదినారాయణ , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోవరత్నం, అప్పలరాజు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం

ప్రజాశక్తి-కరప

సిఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలోని ప్రతి ఇంటిలోని అర్హులైన లబ్ధిదారుల కు సంక్షేమ పథకం అందిస్తున్నారని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. గురువారం అరట్లకట్ట సచివాలయ పరిధిలోని గొడ్డటిపాలెంలో సర్పంచ్ వాసంశెట్టి శ్రీనుబాబు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంల ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి యాళ్ళ సుబ్బారావు ఎంపీపీ పెంకె శ్రీ లక్ష్మీ సత్తిబాబు చింత ఈశ్వరరావు గోపి సత్యవేణి నక్కా సత్తిబాబు ఎంపిటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

అంగరలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

147 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర పిహెచ్సి పరిధిలోని అంగర రాజమ్మ కాలనీలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా 104 సిబ్బంది గురువారం 147 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ పిఎస్ఎస్డి.రత్నకుమారి, డాక్టర్ జెఎ.ప్రియాంక పర్యవేక్షణ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో గర్భిణులను, బాలింతాలు, చిన్నారులు, కిషోర్ బాలికలను తదితరులను పరీక్షించారు. వారికి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్.ఇ. బి.రామారావు, సూపర్ వైజర్లు పి.సురేష్, టి.మేరీమణి, ఎంఎల్హెచ్ పి.దేవి, రమాదేవి ఆరోగ్యకార్య కర్తలు, వెంకటేశ్వర్లు, జివివి.లక్ష్మి, దుర్గ, ఆశ కార్య కర్తలు, అంగన్వాడీ టీచర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు .

'విజిడమ్' యాజమాన్యంపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి -అమలాపురం

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి ముగ్గురు విద్యార్థులు ప్రాణాపాయ స్థితికి చేరుకునేలా చేసిన ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి విజిడమ్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు డిమాండ్ చేశారు. విజిడమ్ స్కూల్లో సంక్రాంతి సంబరాల్లో గాయపడి, అమలాపురం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను గురువారం పిడిఎస్యు నాయకులు పరామర్శించారు. తిరుపతిరావు మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు న్యాయం జరగకుండా స్కూల్ తెరిచే ప్రయత్నం చేస్తే బాధిత విద్యార్థి కుటుంబాలతో అడ్డుకుంటామని బాధ్యులపై చర్యలు తీసుకుని స్కూల్ గుర్తింపు రద్దు చేసేంతవరకు ఉద్యమాన్ని ఉదతం చేస్తామని హెచ్చరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189

అగ్ని బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి నిత్యావసరాలు, సాయం అందజేత

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

వానపల్లిపాలెం బివి.రమణయ్య నగర్ లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన జొన్నాడ వీరాస్వామి కుటుంబానికి గురువారం చింతా కృష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్, అమలాపురం ఎంపీ చింతా అనురాధ సాయం అందించారు. నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయాన్ని వైసిపి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల హనుమంత శ్రీనివాసరావు, నాయకులు ముత్తాబత్తుల వజ్రం,నల్లా శ్రీను, పూతిక దుర్గారావు,కోడూరి శ్రీనివాసరావు లు అందజేశారు.

గాయపడిన బాలునికి 'సాఫ్' ఆధ్వర్యంలో సాయం

ప్రజాశక్తి-కొత్తపేట

సంక్రాంతి ఉత్సవాల్లో కొత్తపేట సంతోషనగర్కు చెందిన బాలునికి గురువారం 'సాఫ్' ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించారు. వివరాలు ఇవి.. సంక్రాంతి ఉత్సవాలు సందర్భంగా కొత్త రామాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా చూడడానికి వచ్చిన స్థానిక సంతోష్ నగర్ కు చెందిన బాలుడు సిహెచ్.సత్య సాగర్ తోపులాటలో రామాలయం బిల్డింగ్ పై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. అయితే స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించారు. బాలునికి మెరుగైన వైద్యం అందించే విషయమై కొత్తపేట 'సాఫ్' సంస్థ సభ్యులు జోగి మురళి ద్వారా విషయం తెలుసుకున్న సంస్థ అధినేత వాసంశెట్టి శుభాష్ గురువారం ఉదయం అమలాపురం సాయి సంజీవని హాస్పిటల్కి వెళ్లి డాక్టర్తో మాట్లాడారు. వైద్యం విషయంలో అయ్యే ఖర్చు తనవంతు సహాయంగా అందిస్తానని బాధిత కుటుంబసభ్యులకు చెప్పారు. ఈ బాలునికి కొత్తపేట సాఫ్ సంస్థ సభ్యుల చేతుల మీదుగా సాయం అందజేస్తామని సుభాష్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కొత్తపేట గ్రామస్తులు, స్థానికులు పాల్గొన్నారు.

'భూ రక్ష'తో భూ వివాదాలకు పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం సర్వే ద్వారా గ్రామాల్లో భూ వివాదాలను పరిష్కరించడంతో పాటుగా భావితరాలకు వివాద రహిత భూములను అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ వివిధ జిల్లాల కలెక్టర్లతో నిర్వహించి రీ సర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ, నివేశన స్థలాలు పట్టాలు జారీ, స్పందన గ్రీవెన్స్, వ్యవసాయ, ఉద్యాన పశు సంవర్ధక గృహనిర్మాణాలు తదితర అంశాల పురోగతిపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేను అన్ని దశలలో వేగవంతం చేసి, వెబ్ ల్యాండ్లో వివరాలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. స్పందన గ్రీవెన్స్ పెండింగ్ ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో ఇ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలన్నారు. సామాజిక తనిఖీలు సకాలంలో నిర్వహిస్తూ పారదర్శకత కు పెద్దపేట వేయాలన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇకెవైసి నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

ప్రతి రైతు పంట నమోదు చేయించుకుని, అనంతరం ఇకెవైసి చేయించుకోవాలని వ్యవసాయ అధికారి కెవిఎన్.రమేష్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని వెదురుమూడిలో నిర్వహించిన వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం 14 వారాలపాటు జరుగుతుందని, రైతు విత్తనం చేసినప్పటి నుంచి పంట కోత కోసే వరకు అవలంబించాల్సిన పద్ధతులు తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో రైతు భరోసా సహాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

నియోజకవర్గంలోని ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాల సభ్యులను ఎమ్ఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు గురువారం పరామర్శించారు. ఏడిదలో సాదే చిన్నారావు, కొమ్ము జస్వంత్ రోహిత్, పైడిమళ్ళ సుజానమ్మ, రాయవరం మండలంలో లొల్లలో దండమూరి ధనుష్, కపిలేశ్వరపురం మండలంలో వల్లూరులో వేగుళ్ళ శేషారత్నం, నల్లూరులో నరాల జయబాబు, మాచరలో కరెడ్ల సర్వేశ్వరరావు, కోరిమిల్లిలో సత్యవతి, కపిలేశ్వరపురంలో మేడిశెట్టి వెంకటరావు, వేద రాజు, నామాల సూర్యవతి, మేకా కోటయ్య, అంగరలో సిద్ధిరెడ్డి సత్తిబాబు, కొట్టాడ జయబాబు, సిద్ధిరెడ్డి చంద్రావతి కుటుంబాల సభ్యులను ఎమ్ఎల్ఎ పరామర్శించారు.

గుండెపోటుతో వైసిపి నేత చంద్రరావు మృతి

ప్రజాశక్తి-అయినవిల్లి

అయినవిల్లికి చెందిన వైసిపి నాయకులు గన్నవరపు చంద్రరావు గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. స్థానిక జెడ్పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావుకు చంద్రరావు పినతండ్రి. మృతుడు చంద్రరావు పార్థివ దేహానికి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ తదితరులు పూల మాలలు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. పలువురు నాయకులు చంద్రరావు మృతికి సంతాపం తెలిపారు.

మహారాజశ్రీ 5వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 420/2020

Between:

Satyavarapu Satyanarayana Murthy, S/o. Viswanadham, Hindu, aged 61 years, Business, United Medical Agencies, Rangreejupeta, Rajamahendravaram.
...*Plaintiff*

AND

1) Arepu Karuna Priya, W/o. late Rajendra Prasad, Hindu, aged 48 years, Business & Property, R/o. Puchlavari lane, Vullithota Veedhi, Rajamahendravaram.
2) Arepu Sunil Datta, S/o. late Rajendra Prasad, Hindu, aged 24 years, Student, R/o. Puchlavari lane, Vullithota Veedhi, Rajamahendravaram.
3) Arepu Phanisri Datta, D/o. late Rajendra Prasad, Hindu, aged 21 years, Student, R/o. Puchlavari lane, Vullithota Veedhi, Rajamahendravaram.
...*Defendants*

పై నంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 23-1-2023 సం౹౹రం తేదీ ఉదయం 10.30 ని౹౹లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
జి.వి.రామలక్ష్మి
రాజమండ్రి 17-1-23 అడ్వకేట్లు, రాజమండ్రి

మహారాజశ్రీ అమలాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 384/2021

Between:

మట్టా వెంకటరావు -వాది

AND

సంసాని లక్ష్మీ రమణారావు, S/o. సూర్యనారాయణ, దుడ్డువారి అగ్రహారం, అమలాపురం.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై నుదహరించిన కోర్టు వారి నుండి ఎన్నిసార్లు దావా సమన్లు జారీ చేసినా ఉద్దేశ్యపూర్వకంగా మీరు తీసుకొనుటలేదు. పై కోర్టు వారి ఆర్డర్ ప్రకారం **ది. 02-2-2023న ఉదయం 10.30 ని౹౹లకు** పై నుదహరించిన కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానింపబడునని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

P.RADHA KRISHNA
Advocate, Amalapuram

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, అమలాపురం

O.S. No.19/2022

Between:

సుంకర వరలక్ష్మి -వాది

మరియు

రంబాల పద్మావతి వగైరాలు -ప్రతివాదులు

D-2: రంబాల భాస్కర కిరణ్, 26 సం౹౹లు, S/o. late నారాయణమూర్తి, D.No. 4-11/A, సిహెచ్.గున్నేపల్లి, ముమ్మిడివరం మండలం, డా౹౹ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

D-3: పలక అలేఖ్య నాగదేవి, 31 సం౹౹లు, W/o. శ్రీనివాస్, డో.నెం. 10-253/10, విశాలాక్షి నగర్, విశాఖపట్నం.

పై నెంబరు దావా పైన తెల్పిన వారి కోర్టులో వాది గారు మీపై తనఖా బాకీ వసూలు నిమిత్తం దావా వేయగా, మీలో 2, 3 ప్రతివాదులైన మీరు దావా సమన్లు తీసుకోకుండా తప్పించుకుంటున్నందున మీకు యీ పబ్లికేషను ద్వారా కోర్టు వాయిదా ది 27-1-2023వ తేదీ తెల్పుతూ సదరు **తేదీ 27-1-2023 ఉదయం 10.30 ని౹౹లకు** మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గాని పైన తెల్పిన కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడును.

నల్లా రవిప్రసాద్, అడ్వకేటు
అమలాపురం అమలాపురం
ది.12-1-2023 సెల్: 9866478976